వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో యువకుడు మృతి, ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం జాతీయరహదారి జర్జంగి గ్రామం సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పొలాకి మండలం కింజరాపువానిపేట గ్రామానికి చెందిన బర్ల అప్పలస్వామి (రాంబాబు) (27) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు రాంబాబు భార్య పిల్లలు నాలుగు రోజుల క్రితం సంక్రాంతికి తన అత్తవారు గ్రామం అయిన యలమంచిలిలో దించి తన గ్రామానికి వెళ్ళిపోయాడు. వారికి తిరిగి తీసుకొనివెళ్ళేందుకు తన గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై వస్తుండుగా జర్జంగి గ్రామ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొనడంతో రాంబాబు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స కోసం 108 సహాయంతో స్థానిక సామాజిక అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాంబాబు మృతి చెందాడు. అప్పటి వరకు గ్రామంలో సరదాగా కుటుంబసభ్యులు, స్నేహితులతో గడిపి అంతలోనే మృత్యువార్త తెలుసుకున్న అలు కింజరాపుపేట గ్రామం, ఇటు యలమంచిలి గ్రామం సోమసముద్రంమైంది. మృతుడు వృత్తిరిత్య గొర్రెల కాపల కాస్తు జీవనం సాగిస్తు, వృద్ధులైన తల్లిదండ్రులు జోగులమ్మ, చిన్నరావులు, భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు సుస్మిత(6), మోక్షిత(4)లు రాంబాబు కష్టంపైనే ఆదారపడి జీవనం సాగిస్తున్నారు. ఇయన మృతితో ఆ కుటుంబం రోడ్డున పడిందని బంధువులు లబోదిబో మంటున్నారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ షేక్ ఖాదర్‌భాషా కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

మండలం జాతీయ రహదారి హరిశ్చంద్రపురం రైల్వే ఫ్లైఓవర్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాధంలో నందిగాం మండలం బడగాం గ్రామానికి చెందిన శిష్టు దేవేంద్ర, శిష్టు నవీన్‌లు గాయ పడ్డారు. వీరు తన స్వగ్రామమైన బడగాం నుంచి విశాఖపట్నం వెలుతుండగా హరిశ్చంద్రపురం ఫ్లైఓవర్ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి రైలింగ్‌కు ఢీకొనడంతో ఈ ప్రమాధం జరిగింది. ఈ ప్రమాధంలో గాయపడిన వీరికి చికిత్స కోసం హైవే అంబులెన్స్‌లో స్థానిక సామాజిక అసుపత్రికి తరలించారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ షేక్‌ఖాదర్‌భాషా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. కాగా దేవేంద్ర హెల్మెట్ ధరించటంతో పెద్ద ప్రమాధం తప్పిందని పోలీసులు తెలిపారు.

విద్యతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-పలాస : విద్యతోనే మనిషి అభివృద్ధి చెందుతారని యాదవ విద్యా నవ చైతన్య సదస్సులో పలువురు వక్తలు అన్నారు. మంగళవారం పలాసలో యాదవ విద్య నవ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచి చదువుకొని 9 ఎంబిబిఎస్ సీట్లు, ఐఐటీ సీట్లు సాధించిన విద్యార్థులు కొర్రాయి యోచన, మట్ట శృతి, కోరాడ శంకర్, వినీత్, ఆవాల లక్ష్మీ, చైతన్య ప్రకాష్, లండ మమతకుమారి, బొల్ల జాహ్నవి, కొర్నాన తరుణ్, తలగాన శ్రీనివాసరావు లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లొడగల కామేష్, కె.శంకరరావు, సప్ప నవీన్, బద్రి గోపాలరావు, దాసరి తాతారావు, అంబటి కృష్ణమూర్తి, వంకల కూర్మారావులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో విజేత 'సింగుపురం'

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని గోపాలపెంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులు పాటు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో సింగుపురం(ఏ) గ్రామానికి చెందిన క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈపోటీల్లో ద్వితీయ బహుమతిని సింగుపురం(బి), తృతీయ స్థానాన్ని ఆయోధ్యపురం గ్రామానికి చెందిన క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపిపి, ఆరంగి మురళీధర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహం అందించేందుకు ఈ పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, యండ కృష్ణవేణి, ఎంపిటిసి, గదిలి మల్లేశ్వరరావు, హస్తకళల కార్పొరేషన్ డైరక్టర్, బొబ్బాది ఈశ్వరరావు, గ్రామస్థులు, ఎం.పాపారావు, తోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పక్కాగా పాటించాలి

ఎన్‌హెచ్ఎఐ, పిడి నర్తు హరికృష్ణ

విశాలాంధ్ర-కవిటి : జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన సాధకులు రోడ్డు నిబంధనలు పక్కాగా పాటించాలని ఎన్‌హెచ్ఎఐ, పిడి నర్తు హరికృష్ణ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కరాపాడు టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల అవగాహన కార్యక్రమం చేపట్టారు. చివరి రోజు కార్యక్రమంలో భాగంగా టోల్ ప్లాజాలో డ్రైవర్లు, రోడ్డు వినియోగదారులకు కంటి తనిఖీ చేపట్టారు. కంటి పరీక్షల నిర్వహించి వాహన చాధకులకు ఉచితంగా కళ్లద్దాలు, కంటి చుక్కలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్స్ సెంథిల్ కుమార్, వివికేఎస్ ప్రసాద్, ప్లాజా మేనేజర్లు జి.వెంకటరమణ, ఉమరుద్దీన్, రవి కొప్పల టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలంలో అక్కుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 ఏడాది 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శివసాగర్ బీచ్‌లో మంగళ వారం ఆత్మీయ కలయిక నిర్వహించి వనభోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆనాటి చిలిపి జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. అనంతరం బీచ్‌లో ఆట పాటలతో గడిపారు. కార్యక్రమంలో మోస కుమార్, పి.శేఖర్, మద్దు రాము, ఎం.శంకర్, వేమన్న, ఈశ్వరి, శాంతిలు పాల్గొన్నారు.

ఘనంగా కోడి రామ్మూర్తి వర్థంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్‌క్రైం : జిల్లా వీరఘట్టం మండలం చెందిన కోడి రామ్మూర్తి నాయుడు వర్ధంతి వేడుకలు, జిల్లా కోడి రామమూర్తి నాయుడు యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు డా. గుండబాల. మోహన్ మంగళవారం ఏడురోడ్ల కూడలి జంక్షన్ వద్ద గల లిఖిత్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులకు ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ స్థాయి మల్లయోధుడిగా పేరుగాంచిన కోడి రామమూర్తి నాయుడు వర్ధంతి వేడుకలను జిల్లాలో నిర్వహించకపోవడం పైన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాలో ఉండే కోడి రామ్మూర్తి నాయుడు ఏకైక క్రీడా ప్రాంగణానికి కూడా అభివృద్ధికి నోచుకుపోవడంపై చాలా విచారకరమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వం స్పందించి తక్షణమే కోడి రామ్మూర్తి క్రీడా ప్రాంగణాన్ని నిర్మించి క్రీడాకారులకు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తు రెడ్డి గురునాధరావు, ఇంటి గోపి, ముత్తు రెడ్డి దుర్గాప్రసాద్, ముత్తిరెడ్డి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటలు పోటీలు

విశాలాంధ్ర-కవిటి : మండలం లోని జి బెలగాం గ్రామంలో యువతి,యువకులకు ఉత్సాహంగా ముగ్గులు పోటీలు,ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు, గ్రామపెద్ద అనంత్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన ఆనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈమేరకు రిటైర్డ్ జవాన్ టోంపా రామారావుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్, డిపిన్స్ సంఘము సభ్యులు పాల్గొన్నారు.

'వీరాచారి' జ్ఞాపకార్థం పేదలకు వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర-నరసన్నపేట : ప్రముఖ వ్యాపారి, చౌతా వీరాచారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. స్థానిక స్వర్ణకారుల భవనంలో సుమారు 60మంది స్వర్ణకార కుటుంబాల్లో పేదలకు ఆయన కుటుంబ సభ్యులు, పార్వతి, లక్ష్మీ, షణ్ముఖరావు, చంద్రశేఖర్‌రావు తదితరులు చీరలు, డ్రస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, ఏఎంసి ఛైర్మన్, పొన్నాన దాలినాయుడు, శిష్టకరణ కార్పొరేషన్ డైరక్టర్, సదాశివుని కృష్ణ, జూనియర్ సివిల్ కోర్టు, ఏజిపి, గొండు సత్యన్నారాయణ, వదాన్యులు, మార్పు విజయ్‌కుమార్, జి.గోపాలరావు, స్వర్ణకార సంఘ ప్రతినిధులు, తాళాబత్తుల గోవిందరావు, అద్దంకి మున్నా, లక్కోజి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

చింతామణి అమ్మవారికి పుస్తెలతాడు బహూకరణ

విశాలాంధ్ర-కవిటి : ఉద్దాన ప్రాంత వాసుల ఆరాధ్య దైవం చింతామణి అమ్మవారికి కవిటి చింతామణి కాలనీకి చెందిన బుర్రకాయల పాపారావు,రాజేశ్వరి దంపతులు పుస్తెలతాడు బహుకరణగా అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం కవిటిలో చింతామణి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం సుమారు లక్ష పదివేల రూపాయలు విలువచేసే పుస్తెలతాడు, కుడకలు, పుస్తెలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావుకు అందజేశారు. అనంతరం రాజేశ్వరి పాపారావు దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఫోటోలు జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు పోల్లాయి లక్ష్మణమూర్తి, చింతామణి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు శ్రీశ్రీశ్రీ వల్లభ నారాయణ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: నైర గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వల్లభ నారాయణ స్వామి రథోత్సవం ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా బుధవారం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ అరవల రామ ప్రతాప్, గ్రామ పెద్దలు కర్రి కృష్ణమోహన్, ఆరవల రవీంద్రబాబు తెలియజేశారు. వేకువజామున 3 గంటలకు పంచామృత అభిషేకముతో రథోత్సవం మొదలవు తుందన్నారు. ఉదయం 6 గంటలకు సర్వ దర్శనాలు, మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. మధ్యాహ్నం రెండు గంటలకు పెళ్ళికాని కుర్రవాళ్ళతో కోడే బళ్ళు ఉత్సవం, సాయంత్రం నాలుగు గంటలకు గ్రామంలో వెలసిన గౌరమ్మ తల్లికి ఊరు ఆడపడుచులతో మురాటలతో చల్లదనం జరుగుతా యని తెలిపారు, సాయంత్రం ఐదు గంటలకు బైరివానపేట గ్రామస్తులచే కోలాటం, సాయంత్రం 6 గంట లకు స్వామి వారి ఉత్సవ విగ్రహా లతో గ్రామ పుర వీధులలో స్వామివారి తిరువీధి మహోత్సవం జరుగు తుందని ఆయన అన్నారు. రాత్రి 10 గంటలకు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రథయాత్ర మహోత్సవము నకు భక్తులు హాజరై స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నిరుపయోగంగా యాత్రికుల వసతి గృహం

విశాలాంధ్ర-జలుమూరు : దక్షిణ కాశీగా పేరొందిన జలుమూరు మండలం శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో పదేళ్ల కిందట రూ.50 లక్షలతో నిర్మించిన యాత్రికుల వసతి గృహాన్ని ఇప్పటి వరకు పర్యాటక శాఖ వారు ప్రారంభించలేదు. దీంతో రూ.50 లక్షల వ్యయం నిరుపయోగంగా మారింది. మరో వైపు యాత్రికులకు వసతి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నిర్వహణ కూడా లేకపోవడంతో ఈ భవనం అద్దాలు కూడా పగిలిపోయాయి.

సచివాలయ సేవలు మెరుగుపడాలి...

- నిబంధనలు లేకుంటే చర్యలు
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయాలలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. మేరకు మంగళవారం పట్టణంలోని లక్ష్ముడుపేట వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారంలో భాగంగా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే స్పందన కార్యక్రమానికి పిర్యాదుదారులు శ్రమకోర్చి రావలసిన అవసరం కలగడం సరికాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఉన్నతాధికారులు చుట్టూ తిరిగే వ్యవస్థను సరిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామ, వార్డు సచివాలయ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్న విషయం సిబ్బంది గుర్తెరగాలని సూచించారు. ఈవిషయమై జిల్లా స్పందన అర్జీలను క్రోడీకరిస్తున్నామని తద్వారా ఆయా సచివాలయాల, సిబ్బంది పనితీరుపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోనున్నామని అన్నారు. సోషల్ ఆడిట్ లో భాగంగా నవరత్నాల సంక్షేమ పథకాల అర్హుల జాబితాలను ఎప్పటికప్పుడు నవీకరించి ప్రజల సమాచారార్థం నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యదర్శులు వారివారి విధులపట్ల పూర్తి అవగాహనతో, పూర్తి వివరాలతో ఉండాలన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాలను అధిక మొత్తంలో తూకం వేస్తున్నారని లక్ష్ముడుపేట రైతులు కలెక్టర్ కు వివరించారు. 80 కేజీలు ఉండవలసిన ధాన్యం వస్తాను 85 నుంచి 88 కేజీల వరకు తూకం అధికంగా తీసుకుంటున్నారని రైతులు వాపోయారు. తేమ అధికంగా ఉందని అందుకే అదనపుగా రెండు మూడు కేజీలు వేయవలసి వస్తుందని మిల్లర్లు చెబుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. ఏ మిల్లు ఇటు వంటి చర్యలకు పాల్పడుతున్నాయో వారిపై సివిల్ సప్లై అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పౌర సేవలను అందివ్వడంలో వాలంటీర్లు ప్రభుత్వ ఉద్దేశ్యాలకు అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠ శాలల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన కన్సిస్టంట్ రిథమ్స్ తనిఖీలను చేస్తూ సమస్యలను యాప్ ద్వారా ఆన్లైన్ చేస్తూ, సమస్యల పరిష్కారానికి ఆయా కార్యదర్శులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ విషయంలో ఏదేని నిర్లక్ష్యం చర్యలు తప్పవని స్పష్టంచేశారు. పరిశీలనలో భాగంగా కార్యాలయ రికార్డులను, సిబ్బంది హాజరును తనిఖీచేశారు. కార్యక్రమంలో మేనేజర్ బి.లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ ఎం.రేణుక, ఏ.ఈ బి.శృజన, ఎ.వి.శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ డి.సన్యాసిరావు, ఎం.ఏ.ఓ ఎం.మోహనరావు, ఎం.ఈ.ఓ రామారావు, ఏపీఎం పి.కూర్మారావు, మండల సర్వేయర్ బి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి నిరుద్యోగ యువతకు శిక్షణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ఎచ్చెర్లలో ద్విచక్ర వాహనాల మెకానిజంలో 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్న ఈ శిక్షణలో పాల్గొనే యువకులకు ఉచిత, భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామ న్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు చెందినవారై, పదో తరగతి చదివిన తెలుపు రంగు రేషన్ కార్డు కలిగిన అభ్యర్థులు శిక్షణకు అర్హులని చెప్పారు. అభ్యర్తుల వయసు 19-45 ఏళ్లకు మించి ఉండరాదన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్లు 79933 404407, 95534 10809కు సంప్రదించాలన్నారు.

తేమ పేరు చెప్పి అదనపు తూకం.... కలెక్టర్‌కు వివరించిన రైతులు

విశాలాంధ్ర-ఆమదాలవలస : అర్బన్‌లో లక్ష్ముడుపేట, రూరల్‌లో శ్రీనివాసాచార్యులపేట సచివాలయాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. సిబ్బంది హాజరు, పనితీరు, పథకాల అమలపై పర్యవేక్షించారు. లక్ష్ముడుపేట సచివాలయంలో ధాన్యం అమ్మకాలపై ఎదురవుతున్న ఇబ్బందులను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇక్కడి రైతులకు మా ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి వ్యవసాయ అధికారులు పరిశీలించిన తరువాత శ్రీకాకుళం, గార మండలాలలో ఉన్న రైసు మిల్లులకు పంపిస్తున్నారని అక్కడ మా ధాన్యాన్ని మిల్లర్లు దించుకోవడానికి క్వింటాకు 5 కేజీలు చొప్పున 80 కేజీల బస్తాకు 4 కేజీల చొప్పున తగ్గించి మాత్రమే తీసుకుంటానని, లేదంటే తీసుకుపొండి మేము మీ ధాన్యం దింపించుకోము మీకు దిక్కున్న దగ్గర చెప్పుకోండి అని సింగుపురంలో గల శ్రీమారుతి సాయి లక్ష్మి రైస్ మిల్లర్, గారలో ఇట్టా శ్రీరాములు రైస్ ఇండస్ట్రీస్, దీపావళిలో శ్రీలక్ష్మీ గణపతి మోడ్రన్ రైస్ మిల్, సానివాడలో గల శ్రీలక్ష్మీ గణపతి సచ్చిదానంద రైస్ మిల్ మరియు గారలోగల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రైస్‌మిల్ వారు ఇబ్బందులు పెడుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ సివిల్ సప్లై అధికారులకు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోమని ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అదనంగా మిల్లర్లకు ధాన్యం ఇవ్వవలసిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఎంపీడీవో రేణుక, ఏ.పి.ఎం. పైడి కూర్మారావు, వ్యవసాయ అధికారి మెట్ట మోహన్, విద్యాశాఖ అధికారి దువ్వల రామారావు, మండల ఇంజనీరింగ్ అధికారి జ్యోతి తో పాటు హౌసింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్‌గా గొండు సీతారాం నియామకం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఆల్ ఇండియా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(ఏఐసిఆర్పీఫ్) సౌత్ జోన్ రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణల కన్వీనర్‌గా ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా ఉన్న గొండు సీతారాంను దేశంలోని అన్నిరాష్ట్రాల ఏఐసీఆర్పీఎఫ్ ప్రతినిధులు మంగళవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన వర్చ్యువల్ విధాన ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. దేశ వ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణ కు సేవలు అందిస్తున్న ఈ జాతీయ ఫోరంలో 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి ఎన్నో ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా రాష్ట్రాల 14 మంది సీనియర్ కన్వీనర్లను జాతీయ, అన్ని జోనళ్ళ రాష్ట్రాలకు కన్వీనర్లుగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ ఎన్నికకు ఫోరం జాతీయ సలహా దారులైన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ శాంతా సిన్హామాజీ ఐపిఎస్ అధికారి వి.వి.లక్ష్మి నారాయణ, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది అశోక్ అగర్వాల్, అంతర్జాతీయ స్థాయిలో బాలల హక్కుల పరిరక్షకులు ఆర్.వెంకటరెడ్డి, డి.ప్రకాష్‌లు సారథ్యం వహించి, సంబంధిత నియామక పత్రం అందజేశారు. అనంతరం గొండు సీతారాం మాట్లాడుతూ తాను ఎన్నో ఏళ్లుగా ఫోరంకు అందిస్తున్న నిర్విరామ సేవలకుగాను జాతీయ కమిటీ పదోన్నతిని కల్పించటం ఆనందంగా ఉందన్నారు.

శ్రీసూర్య స్నేహ చారిటబుల్ ట్రస్టు వితరణ

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రతీ ఆదివారం శ్రీసూర్యనరాయణ స్వామి వారి దర్శనం కు వచ్చే భక్తులకు స్వామి వారి అన్నప్రసాద వితరణ సుమారు 5 నుండి 6 వందల వరకు జరుగుతుందని, ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో సంక్రాంతి సందర్భంగా సుమారు 100 మంది రొడ్ల మీద తిరిగే అభాగ్యులకు దుప్పట్లు మరియు మిఠాయిలు గౌరవ అధ్యక్షులు, శ్రీ కూర్మనాథ స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు డబ్బీరు. శ్రీనివాసరావు (వాసు) చేతులు మీదుగా పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు కరెంట్. మల్లేసు, రాము గోవు, ఐవీ.రమణ, యు రమణ, తేజ, సురేష్, ట్రస్టు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పండగపూట ఎన్సీడీ సర్వే బాట

విశాలాంధ్ర-జలుమూరు : వైద్య ఆరోగ్యశాఖ పండగ రోజు కూడా సర్వే చేపట్టారు. ముఖ్యంగా సంక్రమణ- అసంక్రమణ వ్యాధుల సర్వే వివరాల కోసం మంగళవారం వైద్య సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ సర్వే చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానంతో ఈ సర్వే చేస్తున్నారు. ముక్కనుమ రోజు జలుమూరు మండలం రావిపాడులో సర్వే చేస్తున్న ఏఎన్ఎం వి గౌరిని అందరూ

వైభవంగా శ్రీముఖలింగేశ్వరుని తిరువీధి

విశాలాంధ్ర -జలుమూరు: శ్రీముఖలింగంలో కనుమ సందర్భంగా దక్షిణ కాశీగా పేరు గాంచిన వారాహి సమేత శ్రీముఖ లింగేశ్వర స్వామివారి తిరువీధి.. సోమవారం రాత్రి 3 కిలోమీటర్ల మేర తిరిగి క్షేత్రానికి చేరు కుంటుందని ప్రధాన అర్చకులు నాయుడు రాజశేఖర్ తెలిపారు. వేలాది భక్తులు మధ్య నంది వాహనంపై బయలుదేరిందన్నారు. ఏడాదిలో కనుమ రోజు కార్తీక పౌర్ణమి రోజు మాత్రమే ఈ వాహనాలు తీయడం జరుగుతుందని తెలిపారు.

వ్యక్తిగత కక్షలు తప్ప రాజకీయ ఘర్షణ కాదు

స్టేట్ అవుట్ సోర్సింగ్ డైరెక్టర్ ఖండాపు



విశాలాంధ్ర-బూర్జ: మండలంలోని మదనా పురం గ్రామంలో నిన్న జరిగిన జనసేన నాయకుల దాడికి సంబంధించి నిన్న వెలువడిన వార్తలలో ఎలాంటి వాస్తవం లేదని స్టేట్ అవుట్ సోర్సింగ్ డైరెక్టర్ మరియు వైసీపీ మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు పేర్కొన్నారు. ఈ అంశంపై వెలువడిన వార్తలను తీవ్రంగా ఖండించారు. ఆ తగాదాలు కేవలం కుటుంబ పరమైన వ్యక్తిగత దాడులే తప్ప రాజకీయ తగాదాలు కావని పేర్కొన్నారు. గతంలో వ్యక్తిగతమైన పాత కక్షలతో ఇరువురూ పలుమార్లు ఘర్షణ పడ్డారని, సంక్రాంతి పండగ సమయం కావడంతో మళ్ళీ మాటా మాట పెరిగి ఘర్షణకు దారితీసిందే తప్ప, రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. పెద్దపేట పంచాయతీలో ఇలాంటి విద్వేష పూరిత సాంప్రదాయాలకు తావు లేదని, స్నేహ పూర్వకమైన రాజకీయాలకు పెట్టింది పేరని అన్నారు. జనసేన పార్టీ బ్యానర్లు కట్టుకోవటానికి సంబంధించి ఎలాంటి అభ్యంత రాలు లేవని అన్నారు. ఈ ఘర్షణ బొమ్మిక ప్రధాన రహదారి వద్ద జరిగిందని మదనపురానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఒకవేళ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే మదనాపురం సర్కిల్ వద్ద ఏర్పాటు చేస్తారు కానీ బొమ్మిక వద్ద ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నించారు. ఒక వేళ ఏర్పాటు చేసుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదని, ఏ పార్టీవారైనా ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. ఇది కేవలం వ్యక్తిగతమైన ఘర్షణ తప్ప రాజకీయ ఘర్షణ కాదని ఘంటా పథంగా తెలియజేశారు.

లక్ష్మీనగర్ పాఠశాల అదనపు గదుల స్థల సేకరణ : జె.సి నవీన్

విశాలాంధ్ర-ఆమదాలవలస: లక్ష్మీనగర్ ఉన్నత పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం కనకాద్రి చెరువులో స్థల కేటాయింపు కోసం జె.సి ఎం.నవీన్ మంగళవారం పరిశీలన చేశారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా తరగతి గదులు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. స్థల పరిశీలనలో తహశీల్దార్ ఎం.గణపతిరావు, కమిషనరు (పూ.అ.భా) కె.అప్పలనాయుడు, టి.పి.ఎస్ హెచ్.వి.సత్యనారాయణ, మండల సర్వేయర్ బి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ లెవెల్ వాలిబాల్ శాప్ లీగ్ సెలక్షన్స్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ది వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారి ఆదేశాల అనుసరించి, జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ, శ్రీకాకుళం వారు తేదీ 19-1-2023న శాప్ లీగ్ వాలీబాల్ సెలక్షన్స్‌ను పురుషుల విభాగం వారికి 21 సంవత్సరాలలోపు కోడి రామమూర్తి స్టేడియంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నామని ఎం.మాధురీలత, ముఖ్య శిక్షకులు, జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ, మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ వాలీబాల్ శాప్ లీగ్ సెలక్షన్స్‌కు ఆసక్తిగల పురుషులు తమ యొక్క ఆధార్ కార్డు, ఒక పాస్ ఫోటోతో హాజరు కావలసిందిగా కోరారు.